క్లుప్తంగా

కమిషనర్‌గా నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ



దాచేపల్లి : నగర పంచాయతీ కమిషనర్‌గా బి.నాగేశ్వరరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా నెల్లూరు జిల్లా ఆత్మకూర్ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇన్‌చార్జి కమిషనర్ వేల్పూరి సత్య నారాయణ కమిషనర్ నాగేశ్వరరావుకి బాధ్యతలు అప్పగించారు. కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నాగేశ్వరరావుని చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్‌బాషా, కొమెరబత్తిన విజయకు మార్, కౌన్సిలర్లు సన్మానించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మాచర్ల: మాచర్ల విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో గురువారం 33/11 కేవీ వెల్దుర్తి, మాచర్ల, అనుపు, కొప్పునూరు, మండాది, రింగురోడ్డు పరిధిలోని అనుపు, కొప్పునూరు లిఫ్ట్ ఇరిగేషన్ ఫీడర్‌ల పరిధిలో ఫిబ్రవరి 1న విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.హరిబాబు, డీఈ ఎ.రామయ్యలు తెలిపారు. గురువారం ఉదయం 9గంటల నుంచి 3 వరకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయటం జరుగుతుందన్నారు. నేషనల్ హైవే రెక్టిఫికేషన్ లైన్స్ మెయింటెనెన్స్ మిడిల్ పోల్స్ ఎలక్ట్రికల్ వర్క్స్ నిమిత్తం విద్యుత్ నిలిపివేస్తున్నామన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని బుధవారం వారు కోరారు.

నూతన కమిషనర్ గిరికుమార్‌కు సన్మానం



పిడుగురాళ్ల: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ గిరికుమార్‌ను మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ కొమ్ము ముక్కంటి, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు సన్మానించారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, అధికారులు, సభ్యుల సూచనలతో పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా గిరికుమార్ తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ శ్రీనివాస్ సేవలు మరువలేనివి



విజయపురిసౌత్: వలంటీర్ పండ్ల శ్రీనివాస్ సేవలు మరువలేనివని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మాచర్ల మండలంలోని పసువేముల గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో వలంటీర్ పండ్ల శ్రీనివాస్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆయన పెద్ద మనసుతో స్పందించి శ్రీనివాస్ తల్లి మంగమ్మకు తన సొంత నిధులు రూ.లక్ష అందజేశారు. అనంతరం పీఆర్కే మాట్లాడుతూ విధులలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు పలు సేవలను అందించిన శ్రీనివాస్ మృతి బాధాకరమన్నారు. శ్రీనివాస్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీనిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బూడిద శ్రీనివాసరావు, గ్రామ నాయకులు మట్టపల్లి బ్రహ్మం, పండ్ల నారాయణ, మట్టపల్లి మనోహర్, పోతులూరి కోటయ్య, మట్టపల్లి వెంకట్రావు, బిచ్చాల రామారావు పాల్గొన్నారు.

నూతన మున్సిపల్ కమిషనర్‌గా వెంకటదాస్



మాచర్ల: నూతన మున్సిపల్ కమిషనర్ వెంకటదాస్‌కు పుష్పగుచ్ఛంతో బదిలీపై వెళ్తున్న మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు ఆహ్వానం పలికారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నూతన కమిషనర్ వెంకటదాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రమణబాబు నుంచి బాధ్యతలు స్వీకరించారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

90100 01840 (పిడుగురాళ్ళ)
97053 46588 (మాచర్ల)

Office mail : sakshigntadvt@gmail.com

ప్రతి కుటుంబ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

మున్సిపల్ కమిషనర్ గిరికుమార్



ఓపీ నమోదు చేయించుకుంటున్న వృద్ధులు

పిడుగురాళ్ల: రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం చేపట్టిందని మున్సిపల్ కమిషనర్ గిరికుమార్ తెలిపారు. పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9, 16 వార్డులకు చెందిన ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ముందుగా వైద్య శిబిరాన్ని కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 17 సచివాలయాల పరిధిలోని, 33 వార్డుల ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలని, ప్రత్యేక సర్వే నిర్వహించి అనారోగ్యంగా ఉన్న వారికి ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. వైద్య శిబిరంలో హాజరైన ప్రతి ఒక్కరికి ఓపీ నమోదు నుంచి వైద్య పరీక్షల వరకు వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో చూడటం జరిగిందన్నారు. అలాగే 9, 16 వార్డుల కౌన్సిలర్లు మాదాల కిరణ్‌కుమార్, కత్తెరపు వాసుదేవరెడ్డిలు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ వైద్యశిబిరంలో సుమారు 350 మంది వైద్య సేవలు పొందారని వైద్య సిబ్బంది తెలిపారు. హాజరైన ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ధనలక్ష్మీ, వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్, అమరేశ్వరరెడ్డి, రామాంజనేయులతో పాటు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా బడ్జెట్ సమావేశాలు ఆమోదం

- అభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యం
- ప్రభుత్వ విప్ పీఆర్కే



వైఎస్సార్‌సీపీలో చేరిన తాళ్ళపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులతో ప్రభుత్వ విప్ పీఆర్కే



మున్సిపల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే, మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు

మాచర్ల: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకు పలు పథకాలు చేపట్టి అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పట్టణ పురపాలక సంఘ కౌన్సిల్ హాలులో 2023–24, 2024–25 సంవత్సరాలకు సంబంధించిన సవరణ బడ్జెట్ అంశాలను కోట్ల రూపాయలతో అంచనాలు వేశారు. ఈ సందర్భంగా బడ్జెట్‌కు సంబంధించి ఖర్చులు, ఆదాయం తదితర అంశాలపై ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని అభివృద్ధి చేయటంలో ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రజలకు అవసరమైన నీరు, విద్యుత్, సచివాలయ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. రెండు జాతీయ రహదారులు రూ.800 కోట్లతో వెల్దుర్తి, దాచేపల్లికి రోడ్లు నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. 5400 మందికి ఇంటి పట్టాలు ఇవ్వటం ఇవ్వటం జరిగిందన్నారు. అదే విధంగా 65 వేల మందికి అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం మనందరికీ ఉందన్నారు. ఈ సమావేశంలో బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు. మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు అధ్యక్షత వహించగా కమిషనర్ ఈవీ రమణబాబు బడ్జెట్ వివరాలు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు తదితరులున్నారు.

పురపాలక సంఘ కమిషనర్ సేవలు ప్రశంసనీయం

మాచర్ల: పురపాలక సంఘ కమిషనర్‌గా ఉత్తమ సేవలందించి రెండు సంవత్సరాలు వరుసగా ఉత్తమ కమిషనర్‌గా ఎంపికైన ఈవీ రమణబాబు సేవలు అభినందనీయమని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో బదిలీపై వెళ్తున్న ఆయనకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా మాచర్లకు సుపరిచితులైన కమిషనర్ ఈవీ రమణ బాబు సేవలు ప్రశంసనీయమన్నారు. అన్ని రకాలుగా మాచర్ల పట్టణాభివృద్ధికిఉత్తమ సేవలందించటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పీఆర్కే, మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, అబ్దుల్ జలీల్, బత్తుల ఏడుకొండలు, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, పట్టణాధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్లు కేసీపీ జీఎం వెంకటరమణ, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, పలు సంస్థలకు చెందిన వారు ఆయనను సత్కరించారు.

పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం

మాచర్ల రూరల్: పేదవానికి ఆర్థిక చేయూతనిస్తూ సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలను అభివృద్ధి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనను మెచ్చి పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికీ రానున్న రోజుల్లో సముచిత స్థానం కల్పిస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని తాళ్ళపల్లి గ్రామానికి చెందిన 10 కుటుంబాల వారు టీడీపీకి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరిన సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి మాట్లాడారు. అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా సంక్షేమ పాలన అందిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీలను రాజకీయంగా ఉన్నత స్థానంలో నిలిపేందుకు ఆయన చేస్తున్న పాలనను మెచ్చి పార్టీలో చేరటం ఆనందకరమన్నారు. మోసపూరిత వాగ్దానాలతో మరోమారు ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు మన ముందుకు వస్తున్నారని, గత పాలనలో ఏ ఒక్కరికీ ఒక్క సంక్షేమ పథకమూ అందించిన దాఖలాలు లేవన్నారు. ఇచ్చిన హామీలను 98శాతం అమలు పరచి, ప్రజలకు మేలు జరిగితేనే ఓటు వెయ్యమని నిజాయితీగా మన ముందుకు వస్తున్న జగనన్నకు అండగా ఉండి ఆదరించాలన్నారు. పార్టీలో చేరిన వారిలో కొణిదెల సూర్యనారాయణ, కొణిదెల కిట్టయ్య, రాములు, అరిగెల అంజయ్య, మేకల రామకోటేశ్వరరావు, రమణ, సామ్రాజ్యం, అంజమ్మలు ఉన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకుడు బూడిద శ్రీనివాసరావు, యువజన నాయకుడు యల్లాల బ్రహ్మయ్యయాదవ్, మాజీ సర్పంచ్‌లు జూకూరి వెంకట్రామయ్య, పుట్టా బ్రహ్మయ్య, శ్రీను నాయక్, సంపత్ శేఖర్, పేర్ల చౌడయ్య, అనుముల పున్నయ్యలున్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ పీవీ ఆంజనేయులు

పిడుగురాళ్ల: మైనర్లు స్పోర్ట్స్ బైక్ నడిపితే తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని పట్టణ సీఐ పీవీ ఆంజనేయులు హెచ్చరించారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో బుధవారం విలేకరులతో సీఐ మాట్లాడుతూ పట్టణంలో బులెట్ ద్విచక్ర వాహనానికి ఎక్కువ సౌండ్ వచ్చే విధంగా ఏర్పాటు చేసుకొని వీధుల్లో తిరుగుతున్నారని, అటువంటివారిపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. అలాగే 18 సంవత్సరాలలోపు ఉన్న వారు స్పోర్ట్స్ బైక్ అతివేగంగా నడుపుతున్నారని, మైనర్ల తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. అతివేగంగా ద్విచక్ర వాహనాలను నడిపి ప్రమాదాలకు గురవుతున్నారని, త్రిపల్ రైడ్ ప్రమాదమని అతివేగాన్ని నియంత్రిస్తే ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని, ప్రమాదాల నివారణకు ఇటువంటి చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ పఠాన్ రబ్బానీ ఖాన్ ఉన్నారు.

తహసీల్దార్ పుల్లారావు బదిలీ



రెంటచింతల: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ కట్టెకోట పుల్లారావును తిరుపతి జిల్లాకు బదిలీ చేస్తూ భూ పరిపాలన చీఫ్ కమిషనర్ సాయిప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం సూచనల మేరకు స్థానిక జిల్లాల నుంచి ఇతర జిల్లాలకు బదిలీల నేపథ్యంలో తహసీల్దార్ పుల్లారావును తిరుపతికి బదిలీ చేయడం జరిగింది.

ఇరువురు అధికారులు బదిలీ

దుర్గి: రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్థానిక తహసీల్దార్ జి.రమేష్ కుమార్, మండల అభివృద్ధి అధికారిణి కె.సమతావాణి బదిలీ అయ్యారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి. ఇరువురు అధికారులను ప్రకాశం జిల్లాకు బదిలీ చేశారు. తహసీల్దార్ రమేష్ కుమార్ సమర్ధవంతంగా విధులు నిర్వర్తిస్తూ సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉండి ఉత్తమ అధికారిగా ప్రజల మన్ననలు పొందారు. మండల అభివృద్ధి అధికారిణి కె.సమతావాణి అనేక ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసి సమర్ధవంతంగా విధులు నిర్వర్తించారు.

మూడవ రోజు ప్రజాభిప్రాయ సేకరణ



వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తున్న దృశ్యం

మాచర్ల: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) ఆధ్వర్యంలో మూడవ రోజు వీడియో కాన్ఫరెన్సులో ప్రజాభిప్రాయ సేకరణ బుధవారం రిటైర్డ్ జడ్జి జస్టిస్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగించారు. మూడవ రోజు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా మాచర్ల విద్యుత్ డివిజనల్ కార్యాలయంలో పల్నాడు రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు జె.రాఘవరావు, కార్యదర్శి జి.వి.మల్లిఖార్జునరావు తమ సమస్యలను తెలిపారు. మిల్లులకు విధించిన ఎలక్ట్రిసిటీ డ్యూటీ చార్జిని రూ.1 నుంచి 6 పైసలకు తగ్గించాల్సిందిగా కోరారు. వీడియో కాన్ఫరెన్సు ఈఈ హరిబాబు ఆధ్వర్యంలో జరిగింది. ట్రూ అప్ చార్జెస్ తీసివేయాలని కోరారు. కార్యక్రమంలో డీఈ రామయ్య, ఏఈ హైమావతి, అకౌంట్స్ ఆఫీసర్ చంద్రశేఖర్‌తో పాటు 9 మండలాల విద్యుత్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాభిప్రాయ సేకరణలో విద్యుత్ శాఖాధికారులు పాల్గొని వివిధ సమస్యలను, అభిప్రాయాలను తెలుసుకున్నారు.

ఎస్సీ, ఎస్టీలను అణదొక్కాలని చూస్తే ఊరుకోం



జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రవినాయక్, సభ్యులు

మాచర్ల రూరల్: ప్రశాంతంగా ఉన్న పల్నాడు ప్రాంతంలో రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు ఎస్సీ, ఎస్టీలపై కారుతో దాడులు చేస్తూ వారిని అడ్డం పెట్టుకొని పల్లెల్లో అశాంతిని రేకెత్తించాలని చూస్తున్న టీడీపీ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డికి ఎస్సీ, ఎస్టీలు తగిన బుద్ధి చెబుతారని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సభావత్ రవినాయక్ హెచ్చరించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. టీడీపీ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి కాన్వాయ్‌తో వెళ్తూ కంభంపాడు వద్ద ఎస్టీలు ప్రయాణిస్తున్న ఆటోను ఢీకొట్టి వారిపై దౌర్జన్యానికి దిగటం, వెల్దుర్తి మండలంలో ఉప్పలపాడు వద్ద కారుతో ఢీకొట్టడమే కాకుండా, పచ్చని పల్లెల్లో వర్గాలు రేపుతూ ప్రశాంతంగా ఉన్న ప్రజల మధ్య చిచ్చులు పెట్టే రాజకీయాలు మానుకోవాలన్నారు. వారి ఎన్నికల ప్రయోజనం కోసం దళితులను అడ్డం పెట్టుకొని ఓటు రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. గత టీడీపీ పాలనలాగా దళిత, గిరిజనులను అణచివేసే ధోరణి ఇప్పుడు లేదని, జగనన్న ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనిస్తూ, రాజకీయంగా ప్రాధాన్యతనిస్తూ మమ్మల్ని ముందుకు నడిపిస్తుందని చెప్పారు. టీడీపీ ముఠా రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు మరియదాసు, శ్రీనివాస్, దాసులున్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పాలన

- గ్రామాల అభివృద్ధి ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



సిమెంటు రోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాసు



ఎమ్మెల్యే కాసు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన మహిళలు

గురజాల : వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తూ అభివృద్ధే లక్ష్యంగా పాలన అందించడం జరిగిందని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రం గురజాల నగర పంచాయతీలోని జంగమహేశ్వరపురం–గురజాల గ్రామాల్లో బుధవారం పలు వార్డుల్లో నూతనంగా నిర్మించిన సీసీ డ్రెయిన్‌లు, సిమెంట్ రోడ్లు, సచివాలయాల ప్రారంభంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీల కమ్యూనిటీ హాల్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అభివృద్ధి మరచి కేవలం దాచుకో.. దోచుకో అన్న విధంగా పాలన అందించారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత మట్టి రోడ్లను గుర్తించి సిమెంటు రోడ్లు వేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. అభివృద్ధితో పాటు సంక్షేమం కూడా అందిస్తూ ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలనే ఆకాంక్షతో పలు పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), నగర పంచాయతీ చైర్ పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైస్ చైర్మన్ షేక్ బడేజానీ, మన్నెం కన్యాకుమారి ప్రసాద్, మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పట్టణ కన్వీనర్ కె.అన్నారావు, ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మబుజ్జి, వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ కలకండ ఆంద్రెయ్య, పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ కె.ప్రగతి కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ వి.అమరారెడ్డి , మాజీ జెడ్పీటీసీ బి.ఇష్టకామిరెడ్డి, కె.గిరిబాబు, డీకే, కౌన్సిలర్లు కె.అనిల్‌కుమార్, బండి రవికుమార్, ఇందుకూరి సుబ్బారెడ్డి, యెనుముల దివ్యవాణీసైదారెడ్డి, చవుటూరి వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన 20 కుటుంబాలు

గురజాల : పలు పార్టీలకు చెందిన 20 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేస్తున్న అభివృద్ధి, అందిస్తున్న పథకాలకు ముగ్ధులై వైఎస్సార్‌సీపీలోకి చేరారు. గత ప్రభుత్వంతో పోల్చితే ఈ ప్రభుత్వంలో ఎన్నో విధాల అభివృద్ధి జరుగుతుందని నగర పంచాయతీ పరిధిలోని జంగమహేశ్వరపురంలోని ఎస్టీ కాలనీకి చెందిన కుటుంబాలు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరాయి. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), నగర పంచాయతీ చైర్ పర్సన్ పవన్మయి వీరారెడ్డి, వేలమూరి సైదారెడ్డి, షేక్ నాసర్ సైదా, యెనుముల సైదారెడ్డి తదితరులున్నారు.

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చేద్దాం

మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ కొమ్ము ముక్కంటి



మాట్లాడుతున్న మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ కొమ్ము ముక్కంటి

పిడుగురాళ్ల: వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుందామని మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ కొమ్ము ముక్కంటి తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి కనెక్షన్లు లేని వార్డులకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అజెండాలోని అంశాలను మున్సిపల్ మేనేజర్ శివరామకృష్ణ చదివి వినిపించారు. గడప గడపకు మన ప్రభుత్వం నుంచి రూ.80 లక్షల నిధులు వచ్చాయని చెబుతున్నారు, అవి ఏఏ వార్డులకు వచ్చాయని కౌన్సిలర్ కత్తెరపు వాసుదేవరెడ్డి ప్రశ్నించగా మున్సిపల్ ఏఈ గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రత్యేకంగా రూ.80 లక్షలు విడుదల చేయించారని తెలిపారు. కౌన్సిలర్ పద్మావతి రూ.25 లక్షలు కేటాయించారు కదా..అవి వీటిలోనేనా అని అడగ్గా ఏఈ కాదని సమాధానమిచ్చారు. రూ. 80 లక్షలు 17 సచివాలయాల పరిధిలోకి వస్తాయని తెలియజేశారు. పైపులైన్‌లు ఇప్పటి వరకు ఎన్ని వార్డులలో వేశారని కౌన్సిలర్ కొక్కెర శ్రీను అడగ్గా ఇప్పటికి 21వ వార్డులో పూర్తి అయిందని, త్వరలోనే అన్ని వార్డులలో పూర్తి అవుతాయని తెలిపారు. కౌన్సిలర్ గర్నె నాగేశ్వరరావు మా వార్డులో బోర్లు, బజారుల్లో మట్టి తోలించాల్సి ఉందని అడగ్గా, ఏఈ ఆ పనులను చేయిస్తామని తెలిపారు. కౌన్సిలర్ ముక్కంటి మాట్లాడుతూ 27వ వార్డులో పైపులు బిగించండి లేకపోతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరగా, ట్యాంకర్లను పంపిస్తామని మున్సిపల్ ఏఈ తెలియజేశారు. కౌన్సిలర్ పద్మావతి మా వార్డులో వీధిలైట్ల సమస్య ఉందని తెలపగా, వీధిలైట్లు వచ్చాయని, గౌరవ శాసన సభ్యులు కౌన్సిలర్లు కోరిన విధంగా సరఫరా చేయటం జరుగుతుందని తెలియజేశారు. కౌన్సిలర్ కాంట్రగుంట శ్రీనివాసరావు 12వ వార్డులో విద్యుత్ స్తంభాలు వేయాలని అడగ్గా మున్సిపల్ ఏఈ, విద్యుత్ ఏఈతో మాట్లాడి వేయస్తామని తెలియజేశారు. కౌన్సిలర్ గుర్రం అప్పిరెడ్డి వార్డుల్లో పైపులైన్లు వేయలేదు కాబట్టి ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేలా చూడాలని అడగ్గా, ఏఈ ట్యాంకర్లను పంపిస్తామని తెలియజేశారు. కొక్కెర శ్రీను మాట్లాడుతూ వార్డుల్లో పనులు చేసే సమయంలోను, బిల్లులు మంజూరు చేసే సమయంలో కౌన్సిలర్లుకు తెలియజేయాలని సభ దృష్టికి తీసుకొనివచ్చారు. మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ కొమ్ము ముక్కంటి మాట్లాడుతూ కచ్చితంగా వార్డులో పనులు జరిగే సమయంలో కౌన్సిలర్లుకు తెలియజేయాల్సిందని మున్సిపల్ అధికారులకు సూచించారు. అదేవిధంగా కౌన్సిలర్లు అడిగిన పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

కరుణామయురాలు కానుకమాత



మాట్లాడుతున్న రెవ. ఫాదర్ కఠారి కిరణ్

రెంటచింతల: కనికరం కలిగిన కరుణామయురాలు కానుకమాత అని తాళ్ళచెరువు విచారణ సహాయ గురువులు రెవ.ఫాదర్ కఠారి కిరణ్ అన్నారు. స్థానిక కానుకమాత చర్చి 174వ తిరునాళ్ల మహోత్సవ వేడుకలను పురస్కరించుకుని బుధవారం కానుకమాత చర్చి విచారణ గురువులు రెవ.ఫాదర్ ఏరువ లూర్దుమర్రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పునీత ఆరోగ్యనాథుని మందిరం వద్ద నవదిన ప్రార్థనలలో భాగంగా నిర్వహించిన పవిత్ర సమిష్టి దివ్య పూజాబలిలో ఫాదర్ కిరణ్ భక్తులనుద్దేశించి మాట్లాడారు. క్రైస్తవ విశ్వాసులు పరిపూర్ణమైన హృదయంలో దైవప్రార్థన చేసి క్రీస్తు సూక్తులను అనుసరించి సమాజంలో నిజమైన కథోలికులుగా జీవించాలన్నారు. ఈ సమిష్టి దివ్యపూజాబలిలో సహాయ గురువులు అగస్టీన్, డీకన్ బ్రదర్ కోడిగంటి నిఖిల్, కన్యాస్త్రీలు, చర్చి పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

ఉత్తమ మేనేజర్ శివప్రసాద్‌కు సన్మానం



శివప్రసాద్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ ముక్కంటి, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు

పిడుగురాళ్ల: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్‌గా పని చేసే శివప్రసాద్‌ను, కంప్యూటర్ ఆపరేటర్ నవీన్‌లను మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ కొమ్ము ముక్కంటి, వైస్ చైర్మన్ షేక్ జైలాబ్దిన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...గణతంత్ర దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో పని చేసే మేనేజర్ శివప్రసాద్‌కు ఉత్తమ మేనేజర్‌గా, అదేవిధంగా ఇంజనీరింగ్ సెక్షన్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేసే నవీన్‌కు ఉత్తమ ఎంప్లాయిగా అవార్డు రావటం ఆనందించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ ఆసరా పథకం కార్యక్రమం

మాచర్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాల్గవ విడత వైఎస్సార్ ఆసరా పథకం కార్యక్రమం ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు మెప్మా ప్రాజెక్టు మిషన్ మేనేజర్ ఎం.సుబ్బారావు బుధవారం తెలిపారు. ఉదయం 11 గంటలకు మాను కొండ కళ్యాణ మండపంలో ప్రారంభమయ్యే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పీఆర్కే, మున్సిపల్ కమిషనర్ వెంకటదాస్, తదితరులు పాల్గొంటారన్నారు. పీఆర్కే ఆధ్వర్యంలో మహిళలకు విందును ఏర్పాటు చేశారు.

శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం

వెంకటాపురం, (పందిటీవారిపాలెం గ్రామం), పిడుగురాళ్ళ (మం), పల్నాడు జిల్లా.

e-Procurement Tender

NIT No. P/COE/102/2024 — Dt: 24.01.2024

దేవాలయ పునః నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

ఇట్లు, ధర్మకర్త



పెద్దకర్మ

కీ॥శే॥ చల్లా ఆంజనేయరెడ్డి గారు

తేది. 18-01-2024 గురువారం నాడు స్వర్గస్థులైనారు.

తేది. 01-02-2024 గురువారం "పెద్దకర్మ" జరుగును. కావున తెలియపరచడమైనది.

ఇట్లు : కుటుంబ సభ్యులు

కీ॥శే॥ చల్లా ఆంజనేయరెడ్డి గారు
రిటైర్డ్ సీనియర్ మేనేజర్, SBI

అడ్రస్: Tulasi Banquet Hall
Axis Bank పైన, సాగర్ రోడ్,
బి.యన్. రెడ్డి నగర్, హైదరాబాద్